

# "జు ఘా"

ఐ.వి.యస్. అచ్యుత

"ఎవరా వచ్చి వెళ్తున్నది?" సుశీల కంఠంలోని తీక్ష్ణతకు ఉలిక్కిపడింది సుభద్ర. బిక్కగా తల్లి వెంపుచూసి తల వంచుకుంది.

"మాట్లాడవేం?" కంఠం హెచ్చించింది సుశీల.

"శశిరేఖ!" అంది నంగిగా.

"ఆ పిల్లతో స్నేహం మానమని ఎన్ని సార్లు చెప్పాను. నా మాట విలువ నీకు బోధపడటం లేదు." అంది సుశీల.

"ఆ పిల్ల స్నేహం కోరివస్తూంటే ఎలా కాదన్ను!" అంది సుభద్ర.

"నంగనాచుల్లా స్నేహాలుచేసి కొంపలు ముంచుతారు. వాళ్ళజాతే అంత! ఆ పిల్లతో స్నేహం చేస్తే నీభవిష్యత్తుకే మంచిదికాదు రెండు మూడు సార్లు పలకరించినా ముఖం తిప్పుకున్నావంటే తనే స్నేహం మానుకుంటుంది." అంది సుశీల. సుభద్ధ అయోమయంలోపడింది. శశిరేఖ, సుభద్ర క్లాసు మేట్స్. స్కూల్లో తన క్లాసులో వరసాగ్గా నాలుగయిదు రోజులు చూసింది సుభద్ర. బస్సు దిగేక చిన్న స్టీల్ టిఫిన్ కారియర్ పట్టుకుని తన వెనుకనే వస్తూన్న సుభద్రని చూసి "మీదీ ఈ వీధేనా!" అంటూ పలకరించింది. శశిరేఖ. తన క్లాస్ మేట్. తన వీథిలోనే వుండటం. సుభద్రకి హర్షమే కలిగించింది. చదివేది సెన్త్ క్లాసు ఆ ఏడు పబ్లిక్ పరీక్షలు కూడా వున్నాయి. దగ్గరలో ఒక క్లాస్ మేట్ వుంటే ఇద్దరూ ఒకరికొకరు తోడుగా, రాని పాఠాలు చెప్పుకుంటూ చదువుకోవచ్చును. అని సంబరపడింది. సుభద్ర బస్సు దిగేక ఆ వీధి ముందరగానే వున్న అందమయిన చిన్న డాబాలో వుంటున్నారు. శశిరేఖా, తల్లీ బాగా వీధి చివర్న వున్న పెద్ద భవనంలో ఒక చిన్న ఔట్ హవుస్‌లో వుంటున్నారు. సుభద్ర తల్లి తండ్రులు, సుభద్ర కాక ఇంకా అయిదారుగురు పిల్లలు వున్నారు. శశిరేఖకు పదిహేనేళ్ళు వుంటాయి. పచ్చగా, బొద్దుగా, పెద్ద పెద్ద కళ్ళతో చూట్టానికి ముచ్చటగా వుంటుంది. రవ్వల జూకాలు, రవ్వల అడ్డిగ, కెంపులగాజులు, ముదురురంగు పట్టు పరికిణీలమీద లేత రంగుల జార్జెట్ వోణీలు వేసుకునే శశిరేఖనుచూసి ఏ జిల్లా జడ్జి మనుమరాలో అనుకొన్నది సుశీల. సుభద్ర తెల్లగా వున్నా. విడిగా చూస్తే ఆకర్షణీయంగా కన్పించినా, శశిరేఖముందు వెలిసిపోయిన పాత గుడ్డపీలికలా వుండేది. ఏదన్నా ఫలహారం చేస్తే శశిరేఖ వచ్చేదాక దాచి పెట్టేది సుశీల. వాళ్లు చదివే స్కూలు మహానగరం, నడిబొడ్డున వుండేది. క్లాసు పిల్లలు అంతా తలొకమూలనించీ వచ్చే



వారు. ఎవళ్ళయినా స్నేహితులయినా, ఒకళ్ళ ఇళ్ళకి ఒకళ్లు రావాలంటే రెండేసి మూడేసి, సిటీ బస్సులు మారాల్సి వచ్చేది. అంచేత, శశిరేఖకీ సుభద్రకీ, కలిసినంత స్నేహం, మిగిలిన పిల్లలతో కలవలేదు. సుభద్ర చాలాసార్లు శశిరేఖ వాళ్ళ ఇంటికేసి వెళ్ళింది. కాని ఎప్పుడూ శశిరేఖ వాళ్ళ నాన్నగారిని చూడలేదు. సుభద్రకి ఎప్పుడూ క్లాసు పుస్తకాలూ, నోట్సూ చదువుగోలే, కాని ఎదటివాళ్ళ వ్యక్తిగత విషయాలు ఎక్కు లాగుదామన్నంత యావ వుండేది కాదు. క్లాసులోని పిల్లలు కూడా, మధ్యాహ్నం ఇంటర్వెల్‌లో స్కూల్ ఆవరణలోని చెట్లక్రింద చేరి, అన్నం కారియర్స్ విప్పుకుంటూ, "ఇవ్వాళ ఏదేం కూర? ఇవ్వాళ నీదేం పచ్చడి?" అంటూ, ఒకళ్ళ కూరలు ఒకళ్ళకి రుచి చూపించుకుంటూ భోజనాలు చేసేయటం, సాయంకాలం విడుపు అవగానే ఆదరా బాదరాగా బయటికి పోయి తమ తమ తావులకు పోయే బస్సులని ఎక్కేయటం తప్ప, ఒకళ్ళ వ్యక్తిగత విషయాలు ఒకళ్ళు కలబోసుకుందుకు తీరిక లేనట్లుగానే వుండేవారు. పైగా ఒక్కొక్క పేటనించి వచ్చే అమ్మాయిలు ఒక్కొక్క గ్రూపుగా చేరి వాళ్ళ పేటలోని విశేషాలు చెప్పుకుంటూ వుండేవారు. దానా దీనా, శశిరేఖ కుటుంబ విషయాలు, స్కూల్లో గోప్యంగానే వుండిపోయాయి.

ఇంక పరీక్షలు రెండు నెలల్లోకి వచ్చేశాయి. సుభద్ర తమ ఇంట్లో ఇరుకుగా చిన్నపిల్లల సందడితో చదువుసాగక శశిరేఖ వాళ్ళ ఇంటికి వెళ్ళి చదువుకునేది. ఒక్కొక్కప్పుడు రాత్రుళ్లు చదువుకుని చదువుకుని, నిద్రవస్తే అక్కడనే పడుకుండిపోయేది. అల్లాంటప్పుడు కూడా, సుశీల ఏమీ అభ్యంతరం చెప్పలేదు. అల్లాంటిది, నాలుగయిదు రోజుల్నించీ శశిరేఖ. వస్తే ముఖం చిటపటలాడించుకుంటోంది సుశీల. సుభద్రని ఇంట్లోనే చదువుకోమనీ ఇళ్ళమ్మట తిరిగి చదువుకోకపోతే కొంప మునిగిపోయేదేమీ లేదనీ సాధించటం మొదలుపెట్టింది. దానికి లెక్కచేయకపోయేసరికి ఇవ్వాళ వార్నింగ్ ఇచ్చేసింది. సుభద్రకి పధ్నాలుగేళ్ళవున్నా, వయసుకి మించిన చురుకుతనం తెలివితేటలూ వున్నాయి. క్లాసులో ఎప్పుడూ ఫస్టుమార్కులే తెచ్చుకుంటుంది. శశిరేఖకి బాగా మార్కులు వచ్చినా, ప్రయివేట్ కూడా చెప్పించుకుంటుంది. ప్రయివేటులో ఏమి ఎక్కువ సులభ మార్గాలు చెప్పుతారో అని. సుభద్రకి ఉబలాటం. అంచేత తేలిగ్గా శశిరేఖ స్నేహాన్ని వదులుకో దల్చుకోలేదు.

## "జుత్రా"

"అమ్మా! పరీక్షలు దగ్గర కొచ్చేశాయి. శశి ప్రయివేట్ కూడా పెట్టించుకుంది. ఇప్పుడు ఆ అమ్మాయితో మాట్లాడటం మానేస్తే నాకే నష్టం! నేను లెఖ్ఖల్లో చాలా పూర్‌గావుంటున్నాను. ఇంత దగ్గర్లో నా క్లాస్‌మేట్సు ఎవరూలేరు పరీక్షలు అవనీయి. ఆ పిల్ల ముఖం తెలియనట్లు పడి వుంటాను. సరేనా!" అంది సుభద్ర. సుశీల ఆ మాటకి అంగీకరించింది. ఇంత మంది పిల్లలమీద పదులూ పాతికలూ ఇచ్చి ప్రయివేట్ పెట్టించడం కష్టం. అప్పటికి ఊరుకుంది. తర్వాత ఇంటరులో శశిరేఖ ఇంకోవూరికి వెళ్ళిపోయింది. సుభద్ర బి. ఏ. పూర్తిచేసి బి. ఇడి. ట్రయినింగ్ అయ్యింది. మిగిలిన పిల్లలు కూడా చదువుకు ఎదగటంతో సుభద్ర టీచర్ పని చేసి తెచ్చేసంపాదన కుటుంబానికి అవసరం అయింది. సుశీల తనకు తెలుసున్న బంధువర్గంలో సంబంధాలు వెతుకుతూండగానే సుభద్ర పాతికేళ్ళయువతి అయిపోయింది. ఒకరోజు స్కూలు నించి వస్తూనే ఇంకో చంటిబిడ్డను ఎత్తుకునివున్న ఒక యువతిని సుభద్ర కూడా తీసుకువచ్చింది. సుశీల అనుమాలు పట్టలేదు.

"అమ్మా ఈ అమ్మాయి నీకుతెలుసా!" అంది.

"జ్ఞాపకం రావటంలేదే!" అంది సుశీల.

"నేను శశిరేఖనండీ!" అంది వినయంగా! సుశీల తృళ్ళిపడింది తనలో తాను సంబాళించుకుని.

"బాగున్నావా? నీ కొడుకా!" అంది సుశీల.

"అవును. వీడుకాక పైన ఇద్దరమ్మాయిలున్నారు" అంది శశిరేఖ.

"బాగుంది"అని లోపలికివెళ్ళిపోయింది. సుశీల, సుభద్ర కాస్సేపు ఆ మాటా ఈ మాటా చెప్పుకున్నారు. లోపలికి వెళ్ళి కాఫీ తీసుకువచ్చి యిచ్చింది సుభద్ర.

"మీ అమ్మగారు చాలా మారిపోయేరు. చిన్నప్పుడు నేను మీ ఇంట్లో ఫలహారం చేస్తేకాని వొప్పుకునేవారు కారు!" ఇప్పుడు చాలా "డల్"గా కనిపిస్తున్నారు" అంది శశి.

"మా అమ్మకి ఇప్పుడు కుటుంబపు బరువు బాగా ఎక్కువగా వున్నది. పైగా లోలోపల నాకు పెళ్ళిసంబంధం కుదరటం లేదనే గ్లాని ఒకటి పీడిస్తూ వుంది. అంచేత మాతో కూడా మునుపటంత ఉత్సాహంగా మసలటంలేదు." అంది. సుభద్ర.

"ఏం పెళ్ళిళ్లు పోనిద్దూ!" అంది శశిరేఖ.

"దిగావుగా! నీకు లోతు తెలిసి వుంటుంది. మా లాంటి వాళ్ళకి మధురోహాలు కలుగుతాయి మరి!" అంది సుభద్ర.

"నా సంగతే విను! నేను ఇంటర్ చదువుతోండగా ఒక బ్రాహ్మణుల అబ్బాయి నాచుట్టూ తిరిగేవాడు. అతని అల్లరి. ఆగం భరించలేక మా అమ్మ పెళ్ళి చేసుకుంటావా అని అడగింది. చేసుకుంటాను అన్నాడు. సరే అని తిరుపతి కొండమీద పెళ్ళిచేసింది. మా డబ్బుతో బాగా చదువుకున్నాడు. పెద్ద ఉద్యోగం వచ్చింది. ముగ్గురు పిల్లల తల్లినయినాను. ఇప్పుడు ఆయన పెద్ద పొజిషన్ చూసి ఎందరో వాళ్ళ బంధువుల అమ్మాయిలని పదేసివేల కట్నాలతో ఇస్తామని వస్తున్నారుట! వాళ్ళఅమ్మ, నాన్న ముసలి వాళ్ళయిపోయేరుట! కోడలిచేత సేవలు చేయించుకోవాలని తహతహ లాడుతున్నారుట. అంచేత ఆయన రూమ్మని మళ్ళీ పెళ్ళి చేసుకున్నారు! ఆయనవల్ల నా చదువు అగిపోయింది. లేకపోతే నేనూ బాగా చదువుకుందును. ఇప్పుడు ముగ్గురు పిల్లలను పోషించిపైకి తీసుకురావాలి! అంచేత టైపూ, షార్టుహేండూ నేర్చుకోవాలని చూస్తున్నాను" అంది శశి. సుభద్రకి కష్టంవేసింది.

"అదేం! పెద్దవుద్యోగస్థు డయినాడుగా మిమ్మల్ని పోషించడా! కోర్టులో దావా చేయలేకపోయావా!" అంది ఉద్రేకంగా. శశి మ్లానంగా నవ్వింది.

"పిచ్చిసుభా! దావా యెల్లా వేస్తాను? పెళ్ళంటే పెళ్ళి అని ఏదో గుళ్లో మూడు ముళ్ళు వేశాడు. మాదేం రిజిష్టర్ పెళ్ళి కాదుగా! అక్కడికీ అడిగాను ఆయనకి మా డబ్బు. నా శరీరం పనికివచ్చేయి. కాని ఆ ముసలాళ్ళకి సేవ చేయటానికి నేను పనికిరాకపోయేను. మా అమ్మ పెద్దదయిపోయింది. వున్న కొద్ది పాటి ఆస్తి ఆయన చదువుకీ, నా పురుళ్ళకీ ఖర్చు అయిపోయింది. మరీ ప్రాధేయపడితే వందో రెండువందలో ముష్టి పడేస్తారనుకో. నాకది ఇష్టంలేదు! నా పిల్లల్ని నేనే పెంచగలను. ఈ విశాల ప్రపంచంలో బ్రతకటానికి మార్గాలేలేవా! మా అమ్మ అల్లుడ్ని ప్రాధేయపడింది కాని. నేను మటుకు ఆయన రెండిళ్ళ మధ్య తిరగటాన్ని సహించను అని ఖచ్చితంగా చెప్పాను" అంది. శశి. ఆ పిల్ల పెద్దపెద్ద కళ్ళల్లో నిండయిన ఆత్మవిశ్వాసాన్ని చూసి విస్తుపోయింది. సుభద్ర! శశిరేఖ వెళ్ళినాక తల్లితో అంది సుభద్ర. "చూసేవా అమ్మా! శశిని భర్త వదిలేశాడట! పాపం ముగ్గురు పసిపిల్లలూ! చేతిలో డిగ్రీ అన్నా లేదు!"

"ఆ నా ముఖం! వాళ్ళకి పెళ్ళిళ్ళేమిటి! మళ్ళీ ఎవళ్ళనో చేరదీస్తుంది" అంది సుశీల. సుభద్ర మనస్సుకి కష్టంతోచింది. "శశి అల్లాంటి మనిషికాదు! టైపూ, షార్టుహేండూ నేర్చుకుంటూందట. ఉద్యోగం చేసి పిల్లలని పెంచుతుందిట!" అంది సుభద్ర. "ఆఁ! ఈ నిర్ణయాలు ఎన్నిరోజులు నిలవగలవే పిచ్చి ముఖమా! అందమయినది వయసులో వున్నది! పైగా వాళ్ళకులంలో తప్పులేనిది! ఎవరో ఒకరు ఆకర్షించక మానరు!"అన్నది సుశీల.

"నేను చిన్నప్పుడు వాళ్ళింటికి అస్తమానూ వెళ్ళేదాన్ని. వాళ్ళ అమ్మకోసం ఎవరూ రాగా నేను చూడలేదు. శశి వాళ్ళ నాన్నగార్నికూడా నేనెప్పుడూ చూడలేదు" అంది సుభద్ర.

"వాళ్ళ నాన్న బజార్లో పెద్ద వ్యాపారం వున్న సేఠ్‌జీ అట. ఆయనే శశివాళ్ళ అమ్మని పోషించేవాడుట! శశికి ఎన్ని నగలుండేవో జ్ఞాపకంలేదూ!"అంది సుశీల.

నగల మాట సుభద్రకి ఎందుకు జ్ఞాపకం లేదూ? ఆ నగలు పెట్టించి తల్లి


ఉగాది శుభాకాంక్షలతో

**జయశ్రీ సాహితి పజిల్ నెం. 9**

నమూనా

| | | | |
|---|---|---|---|
| 15 | 14 | 17 | 20 |
| 18 | 19 | 16 | 13 |
| 12 | 9 | 22 | 23 |
| 21 | 24 | 11 | 10 |

9 నుంచి 24

సాతులూరు P.O. 522549 గుంటూరు (జిల్లా) A.P.

రు. 10, 000 గెల్వండి ముగింపు 25-4-73

1 ఎంట్రీ 1-00 100 ఎంట్రీలు 80-00

15-4-73 లోపు ముందుగా అందిన ఎక్కువ ఎంట్రీలకు 2 లాంబ్రెట్టా స్కూటర్లు రైటు కాకపోయినా.

నెం. 9 లో 11 నుంచి 26 వరకుగల అంకెలు వాడి ఎటుకూడినా 74 రావలెను. ఎంట్రీలకు M.O. రసీదు జత చేయవలెను విజేతల లిస్టుకు 25 పై॥ల కవరు పంపవలెను.

మిగతా నిబంధనలు మామూలే. కీ సొల్యూషన్ 30-4-73లో జ్యోతి డైలీలో చూడండి.

తనవి రెండు మూడు ఫొటోలు కూడా తీయించింది.

"ఎందుకు జ్ఞాపకం లేదూ! నేను ఫొటోలు కూడా తీయించుకున్నాగా? శశి వాళ్ళమ్మగారు ఆ సేఠ్‌గారి నౌకర్రినే నమ్ముకుని వుండేదిలాగుంది. లేకపోతే ఇంకా బోలెడు డబ్బు సంపాదించునుగా?" అంది సుభద్ర. "అదే అయ్యుంటుందిలే! లేకపోతే ఇప్పుడు శశిరేఖకి ఉద్యోగం కోసం తడుములాట ఎందుకు?" అంది సుశీల. సుభద్ర ఏదో ఆలోచనలో పడింది.

అయిదారు నెల్లుగడిచాయి. ఈ రోజుల్లో సుభద్రకి రెండు మూడు సంబంధాలు చూసేరు ఒకటి వాళ్ళకి నచ్చక. ఒకటి వీళ్ళకినచ్చకపొసిగిపోయాయి ఒకరోజుడవయాన్నే ఒక పెళ్ళివాళ్లు వచ్చేరు. పిల్లవాడు టెక్నికల్ కోర్స్ ప్యాసయినాడు. చామనచాయగా పొడుగ్గా వున్నాడు. సుభద్రని చూసి చూడటంతోనే నచ్చిందని వాళ్ళ నాన్నతో గుసగుస లాడేడు. సుభద్ర తెల్లగా అరటిదూటలాగుంటుంది. సన్నగా పొడుగ్గా వుంటుంది. చిన్న నొక్కు నొక్కుల జడ. కోల ముఖం- పెద్ద ఆకర్షణీయంగా లేకపోయినా-

వినయ విధేయతలు మూర్తీభవించి వుంటుంది. పెళ్ళివాళ్ళు నచ్చిందని చెప్పి వెళ్ళినాక సుభద్ర తన స్కూలుకి తను వెళ్ళిపోయింది. సాయంకాలం రాగానే కూతురికి కాఫీ ఇచ్చి, ప్రక్కన కూర్చుంది సుశీల. తల్లి అలా కూర్చుందంటే ఏదో ఉపోద్ఘాతానికి ఎదురుచూస్తోనే వుంటుంది సుభద్ర." ఇవ్వాళ సుబ్బం పిన్నిగారు వుత్తరం వ్రాసేరు" అంది. సుశీల. "ఏమిటి విశేషం?" అంది. సుభద్ర.

"వాళ్ళ ఆడపడుచు తోటికోడలు కొడుకు వున్నాడుట! ఢిల్లీలో వున్నాడుట! ఐ. ఎ. యస్. ఆఫీసర్‌ట! పొడుగ్గా, తెల్లగా వుంటాడుట! తెల్లటి అమ్మాయి చదువుకున్నది అయితే, కానీ కట్నం అక్కర్లేదుట! చూట్టానికిరమ్మనివ్రాయమా" అంది సుశీల. సుభద్రకి ఈ మధ్య ఇదొక కొత్తరకం వ్యవహారంగా కన్పించింది. చాలా రోజులు సుభద్రకి తెలియపర్చకుండానే పెళ్ళివాళ్ళని ఆహ్వానించేవాళ్ళు బి. ఎ. చదువుతూండగా, తీరా కాలేజీకి వెళ్ళబోయేసరికి, 'సుభా ఈ పూట కాలేజీకి వెళ్ళకు. నిన్ను చూట్టానికి వస్తారు.'అనే వాళ్లు తల్లితండ్రులు. వెంటనే డ్రస్సు మార్చుకుని ఇంట్లో కూర్చునేది. బి. ఇడి ట్రయినింగ్ అయినాక ఉద్యోగంకూడా వచ్చింది. ఇప్పుడు, ఫలానా వాళ్ళ వివరాలు ఇవి! వాళ్ళను చూసుకుందుకు రమ్మనమని వ్రాయమా! అని సలహాలు అడుగుతూ పెళ్ళిచూపులు జరుపుతున్నారు. సుభద్రకి విసుగేసింది.

## గాథావళి — 347

# జోసిఫ్ బ్రాడ్‌స్కీ

రష్యాలో విప్లవానంతరం ప్రభుత్వం మతాన్ని బలవంతంగా అణచివేసింది. అర్థశతాబ్దానంతరం ఈనాటికి జోసిఫ్ బ్రాడ్‌స్కీలో పారలౌకిక చింతన నిండుగా దర్శనమిచ్చింది. ప్రభుత్వాన్ని విమర్శించకపోయినా దండశాసనానికి గురికాక తప్పలేదు. 1962లో బ్రాడ్‌స్కీ యింటిమీద దాడి చేశారు. యోగసాధకులైన యిద్దరు మిత్రుల్ని అరెస్టు చేశారు. లెనిన్‌గ్రాడ్ పత్రికలో 'ఎ పారా లిటరరీ పారసైట్' అనే వ్యాసం ప్రచురించబడింది. అది వ్రాసిన ముగ్గురిలో ఒక రహస్య పోలీసు కూడా ఉన్నాడు. లెనిన్‌గ్రాడ్ కోర్టులో 1963 నవంబరు 29న కేసు విచారణ ప్రారంభమైంది. జడ్జి షేడమ్‌సవాలేవా. బ్రాడ్‌స్కీని పిచ్చాసుపత్రికి పంపారు. అక్కడనుంచి వచ్చి యింకా మందు పుచ్చుకుంటూ ఉండగానే నడివీధిలో అరెస్టుచేసి సవాలేవా ముందు హాజరు పరిచారు. విచారణ తీరు ఈ విధంగా వుంది:

"నీ వృత్తి ఏమిటి."

"నేను కవిని."

"తిన్నగా నిలబడు-గోడకానుకోకు. కోర్టువేపు చూడు. నిత్యవృత్తి ఏదన్నా వుందా?"

"కవిగా వుండటమే నా వృత్తి అనుకుంటున్నా."

"నీ ప్రత్యేకత ఏమిటి?"

"నేను కవిని. అనువాదకుణ్ణి."

"ఎవరిచేత కవిగా గుర్తింపబడ్డావు? కవుల్లో ఎవరు చేర్చుకున్నారు?"

"ఎవ్వరూ లేరు. నన్ను మానవజాతిలో ఎవరు చేర్చుకున్నారు?"

"కవి కావటానికి చదువుకున్నావా?"

"ఏమిటి?"

"ప్రజలు చదువుకోటానికి విజ్ఞానం సంపాదించటానికి పాఠశాలలున్నాయి. కవి కావటానికి చదువుకున్నావా?"

"ఈ విషయం అక్కడ బోధిస్తారనుకోను."

"అయితే ఎలా చదువుకున్నావు?"

"భగవంతుడిచ్చాడని అనుకుంటున్నాను."

ఈ విచారణనుబట్టి బ్రాడ్‌స్కీ కృతక కవి కాడు. సహజకవి అనిపిస్తుంది. అయినా కఠినశిక్ష విధించారు. చెరసాలకు పంపారు. అనేకమంది యువకులు ఆహారం, పుస్తకాలు తెచ్చి యిస్తుండేవారు. తరువాత పోలీసులు ఎవ్వరినీ రానీయకుండా ఆపుచేశారు. బ్రాడ్‌స్కీని విడుదల చేసినట్టు అసత్య ప్రకటన చేయటం జరిగింది. ఆర్కిటిక్ వలయంలో సంవత్సరంనర గడిపిన తరవాత 1966 అక్టోబరులో విడుదల చేశారు.

బ్రాడ్‌స్కీ సత్యవాది. అసత్యానికి వైయక్తికంగానూ ఆధ్యాత్మికంగాను పరమ శత్రువు. అసత్యానికి సమాధి కడదామంటాడు. కవిత్వంలో లోతైన దృష్టి. పరలోక చింతన సుస్పష్టం. వైరాగ్యం. దుఃఖం తొంగిచూస్తాయి. సామాజికవాది కాడు. సామాజిక వ్యతిరేకి కాడు. కవి ఆకాంక్ష వ్యక్తి ఆధ్యాత్మికాభివృద్ధి. బ్రాడ్‌స్కీ దుఃఖం అంతరంగికమైనది. పవిత్ర దుఃఖం పాపప్రక్షాళనం చేస్తుంది. ఈ విధమైన ఆధ్యాత్మిక దుఃఖం పస్టర్నాక్ అనుభవాలలో కూడా దర్శనమిచ్చింది. ఏకాంతం సత్యానికి. దిగంబరత్వం పరిపూర్ణతకూ. దారిద్ర్యం తేజస్సుకూ సంకేతాలుగా ఉపయోగించాడు. బాధపడటం మానవుని పారమార్థిక స్థితిగా భావించుకోవాలి భౌతిక జగత్తును మృతజగత్తుగా భావిస్తాడు. మరణం మనకి మరణం మన దుఃఖం మరణం మన స్వేదం అంటాడు. మృత్యువు అమరత్వం ఒకే నాణెపు బొమ్మా బొరుసులు. బ్రాడ్‌స్కీ ప్రేమించేది అమృత జగత్తును. అందుకే నేను మరో దేశాన్ని ప్రేమిస్తానంటాడు. జాన్ డన్‌మీద ఎలిజీ వ్రాశాడు. వర్తమాన రష్యా కవులలో కనిపించని అపార్థివ లక్షణాలు బ్రాడ్‌స్కీలో విరాడ్రూపంగా సాక్షాత్కరించాయి. మాంత్రిక వాస్తవికతతో కూడిన వర్ణనలతో నిండి కవిత్వం ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. అర్థబోధ క్లిష్టంగా ఉన్నా కవిత్వం ఆలోచనామృతంఅనే సూక్తికి వెలిగా కాదు. ఈ రకం కవిత్వాన్ని ఆంగ్లంలో మెటాఫిజికల్ పొయిట్రీ అంటారు. చెప్పుకోవలసిన ఐతిహ్యాలు. మామూలు పదప్రయోగాలు. శైలిలో శుష్కసౌందర్యం కవితా లక్షణాలు.

బ్రాడ్‌స్కీ సృజనశీలి. ఆలోచనా జీవి.

శివకుమార్

## "ఝు ఠ్రి"

"ఉదయం వచ్చినాయన నచ్చానని చెప్పాడుగా! మళ్ళీ ఈ కొత్త సంబంధం ఎందుకు? ఉదయం వచ్చినాయన సంబంధమే ఖాయం చేసెయ్యండి!" అంది సుభద్ర. సుశీల సుభద్ర భుజంచుట్టూ చెయ్యేస దగ్గరగా తీసుకుంది.

వెర్రితల్లీ! వచ్చిన సంబంధాలు అన్నీ పొసిగిపోతున్నాయనేగా ఇంత తొందర పడుతున్నావు. ఈ అబ్బాయికి ఆస్తిలేదు. పైగా చామనచాయగా వున్నాడు. మీ నాన్న కూడా కాకి ముక్కుకిదొండపండులా వుంటుంది అన్నారు. ఇప్పుడు చూడబోయే సంబంధం మనకన్నివిధాలా అనుకూలంగా వుండేలా వుంది. అది చూస్తే మంచిదిఅందిఅనునయంగా సుశీల సుభద్ర ఎనిమిదేళ్ళనాటి కలలుగనే కన్నె పిల్ల కాదు! వ్యక్తిత్వం సంతరించుకున్న పరిపూర్ణ యువతి!

"అమ్మా! శశి రేఖని భర్త వదిలే శాడన్నప్పుడు నువ్వే మన్నావో గుర్తుందా." అంది సుభద్ర.

తలెత్తింది. ఆశ్చర్యంగా సుశీల.

"భర్త వదిలేసినా యింకో భర్తని ఎన్నుకోగల దని అన్నావు! జ్ఞాపకం లేదూ!" మళ్ళీ రెట్టించింది సుభద్ర!

"జ్ఞాపకం లేకేం? వాళ్ళది వేశ్య కుటుంబం! వాళ్ళుఒకే భర్తతో జీవితాంతం వుండాలనే నియమం వాళ్ళకి వుండదు. ఇప్పుడు దానికీ దీనికీ సామ్యం యేమిటే?" అంది సుశీల. కూతురుస్వవిషయంవదిలేసి, స్నేహితురాలి ప్రస్తావన దేనికి తీసుకు వచ్చిందా అని మనస్సులో మల్లా గుల్లాలు పడుతోంది సుశీల! ఎంత తరిచి చూసినా కూతురి ఆంతర్యం పసిగట్టలేక తహతహలాడింది సుశీల.

"అమ్మా! తండ్రి ఎవరో తెలియకపోయినా, ఒకే ఒక తండ్రి పోషణలో నిశ్చింతగా పెరిగింది. శశిరేఖ! మనసిచ్చానన్న యువకునికి శరీరం ఇచ్చి అర్ధాంగి అయ్యింది! మనస్ఫూర్తిగా అతని ముగ్గురి పిల్లలకి తల్లి అయ్యింది. ఇప్పుడు ఆ భర్త చాపల్యంచేత విడచిపెట్టినా, దృఢచిత్తంతో ఆ పిల్లల పెంపకంకి నడుం కట్టింది! అల్లాంటి శశిరేఖకి. కులంలేదని. వాళ్ళకి ఆకర్షణే ప్రధానమని ఆర్థిక లాభమే ముఖ్యావసరమని మనలాంటి మధ్యతరగతి పతివ్రతలు వాళ్ళని చులకనగా చూస్తారు! మన సమిపానికి వాళ్ళు రాబోతే హీనమయిన మాటలతో అవమానపరుస్తారు! మనం వాళ్ళకన్నా ఏ విధంగా ఎక్కువయినాము? ఉదాహరణగా నన్నే తీసుకో! నాకు కన్నెగా బంగారు ప్రాయంలో వుండగా మీరు సంబంధాలు తేవటం మొదలుపెట్టారు. వచ్చి చూసి నన్ను నచ్చానని చెప్పి వెళ్ళిన ప్రతి వరుని నా కాబోయే భర్తగా ఊహించాను. అతనితో సంసారం ఎల్లా వుంటుందో పిల్లలు ఎల్లా పుడతారో అని కలలు కంటూ వుండేదాన్ని ఇంతలో మీకూ, అతని తరపు వాళ్ళకీ కట్నాలలో తేడావచ్చో లేక వాళ్ళ తాలూకు సాంఘిక పరపతి మీకు నచ్చకో ఆ సంబంధం పొసిగిపోయేది. మళ్ళీ ఇంకో పెళ్ళి కొడుకుని మీరు తేవటం! అతనికి నేను నచ్చటం, నాకు అతను నచ్చటం మళ్ళీ ఆ సంబంధం పొంగిపోవటం! ఈ ఎనిమిదేళ్ళగా నేను ఎంత మంది పెళ్ళికొడుకులతో సంసార జీవితం ఊహించుకోవాల్సి వచ్చిందో నీకు తెలియనిది కాదు.

ఒక స్త్రీ పురుషుడ్ని మనసుచేత తలిచినట్లయితే ఆ స్త్రీ అతనికి మానసికంగా భార్యఅయ్యే తీరుతుంది. అతను స్వీకరించినా, స్వీకరించకపోయినా, ఆ యువతి మట్టుకు అతని సతిత్వానికి అంగీకరించక తప్పదు. వివాహం ఒక జూదం లాంటిది. అందులో గెలుపు. ఓటములు జీవితం చివర్నకానీ తేలవు! ఒక జీవిత కాలం సాగే ఈ జూదపాటకి ఇంతమంది మధ్యవర్తులు ఇన్నివేల రూపాయల ఖర్చులు. ఇంతమంది తమ ఉజ్జీలను చూసుకోవటాలూ యింత హంగామా దేనికి? యీ ఎనిమిదేళ్ళనుంచీ ప్రతి పెళ్ళి కొడుకుతోనూ నా జీవితం. ఊహించీ ఊహించీ మానసికంగా చాలా పతనమయ్యేను. వెలయాలి కూతురయినా. ఒకే ఒక యువకునికి, మనస్సు పోగొట్టుకోకుండా. శరీరం అర్పించి. కష్టమో. సుఖమో. జీవితం పంచుకున్న శశిరేఖకన్నా నేను చాలా అటడుగున ఉన్నాను రోజుకి పాతికమంది పెళ్ళి కొడుకుల శల్యపరీక్షలకి నిలబడి. వాళ్ళ ముఖాలలో కాస్త మెచ్చికోలు కనబడగానే వాళ్ళతో ఊహించుకుంటూ కలల అలల మీద తేలిపోయే పెద్ద కులాల ఘరానా పెళ్ళి కూతుళ్ళ కంటే తమను మెచ్చిన వాడికి శరీరం అర్పించి, ఎన్నో అవమానాలనీ. అత్యాచారాలనీ సహిస్తూ, వాళ్ళ సంతానాన్ని పెంచి పెద్దచేసే తృప్తితో దాంపత్య బంధాన్ని ఒక సవాల్‌గా స్వీకరించగలిగే ఈ మాతృమూర్తుల త్యాగం గొప్పది కాదా? ఇంకా ఎందుకు నన్ను పతితను చేస్తారు! ఇవ్వాళ ఉదయం వచ్చినాయన, తను నలుపయినా. నేను నచ్చినట్టు చెప్పారు. ఈ సంబంధమే సెటిల్ చేసెయ్యండి. ఇంక నేను చాలా అలసిపోయాను నా మనసుతో నేను జూదమాడలేను" కూతురి మాటలకు తెల్లబోయింది సుశీల.


### శ్రీ పద్మావతీ సాహిత్య పదావళి, No: 3.

కొల్లిపర (P.O) 522304. గుంటూరు (జిల్లా) A. P.

## గెలుపొందండి. రు. 8,000/-లు. ముగింపు : 30-4-73

1 కూపను రు. 1-00, 100 కూపన్లు రు. 80-00. తేదీ: 25-4-73 లోపు ఎక్కువ కూపన్లు పంపిన ఇద్దరికి 2 రాలీ సైకిలు లేక రు. 400/- లు. రైటు కాకపోయినా ఇవ్వబడును.

NO. 2 సొల్యూషన్

| | | | |
|---|---|---|---|
| 5 | 8 | 19 | 18 |
| 17 | 20 | 7 | 6 |
| 12 | 9 | 14 | 15 |
| 16 | 13 | 10 | 11 |

నమూనా

నిబంధనలు : (1) 6 నుంచి 21 వరకుగల అంకెలు నిలువు, అడ్డము, మూలలు ఎటుకూడినా 54 రావలెను. వాడిన అంకె వాడరాదు. (2) తెల్లకాగితంపై వ్రాసిపంపవచ్చును. మీ కూపన్లుతో M.O రశీదు పంపవలెను. M.O రశీదు లేని కూపన్లు, ముగింపు తరువాత వచ్చు కూపన్లు చెల్లవు. కూపన్లుపై అడ్రస్ తెలుగులో నే వ్రాయవలెను. (3)మా అఫిషియల్ సీల్డు సొల్యూషన్‌తో సరిపోల్చి ఖచ్చితంగా 6 నుంచి 21 బహుమతి ఇవ్వబడును. సొల్యూషన్‌లోనికి సరిపోని అంకెను ఒక తప్పుగా లెక్కింపబడును. (4) మేనేజుమెంటు వారిదే తుది నిర్ణయము. అదే న్యాయబద్ధమైనది. (5) ఆక్షేపణలు ఉన్నచో సొల్యూషన్ ప్రకటించబడిన వారం రోజులలో రు. 10/-లు పంపుచూ మాకు తెలియపరచవలెను. మీ ఆక్షేపణలు నిజము కానిచో రు. 10/-లు కోల్పోదురు. (6) తమ కూపన్లుతో 35 పై॥లు స్వంత అడ్రస్‌గల కవరు పంపినవారికే N.O 3. లిస్టు, NO. 4 కూపన్లు పంపబడును. సొల్యూషన్ 9-5-73 ఆంధ్ర జ్యోతి డెయిలీలో.

"అవును అమ్మాయి మాట సబబుగానే వున్నది. వాళ్ళకి నచ్చక వాళ్ళు చేసుకోక పోతేనే ఆడపిల్ల అయిదారుగురు చూసుకుంటే కాని. చెల్లటం లేదు. అందులో తీరా వాళ్ళు నచ్చిందీ అంటే. మనం అంత కన్న ఆస్తి. అంతస్థు. హోదా. వున్న వాళ్ళ కోసం వీళ్ళను కాదనటంతో అమ్మాయికి బాగా విసుగేసి వుంటుంది" అన్నాడు తండ్రి.

"అవును.తన జీతం. అంతా మిగతాపిల్లలకి ఖర్చు అవుతోంది. అని దిగులు పట్టుకుంది కాబోలు। పెళ్ళిళ్ళు చేయటం అంటే నాలుగూ విచారించి. మంచీచెడ్డా కనుక్కోకుండా చేసేయగలమా। నయమే। అసలు ఇన్నేళ్ళు పెంచటమే బుద్ధితక్కువ అయింది. దీనికడుపు చల్లగా. ప్రేమించానంటూ. ఏజాతి తక్కువవాడినో కట్టుకుని కూర్చుంటే అప్రతిష్టపాలు అయిపోదుము। నలుపో తెలుపో అది కట్టుకుంటానంటే మనకేం పోయింది। సంసారం చేయాల్సింది అదేకదా!" అని సమర్థించుకుంది సుశీల.

పెద్దవాళ్ళు ఎంతకీ పిల్లలు తమ మాటకి ఎదురు చెప్పకూడదనే అనుకుంటారు. కాని వయసు వచ్చిన పిల్లలకి స్వంత అభిప్రాయాలు వుంటాయని. వాటిని ఆచరణలో పెట్టటానికి తాము అడ్డుతగులుతూ వుంటామని వాళ్ళకి తెలియదు. తాము నీళ్ళు పోసి బట్టలు తొడిగి. చదువు చెప్పించి. పెంచిన పిల్లలు తమ ప్రవర్తనలో. మాట తీరులో తప్పు పట్టటం సహించలేరు తల్లి తండ్రులు। అందుకే పిల్లల అభిప్రాయాలు. ధైర్యంగా వాళ్ళ ముందు చెప్పగలిగితే వాట్లకి వక్రభాష్యాలు చెప్పుకుని సంతృప్తి పొందుతారు. సుభద్ర విషయంలోనూ ఇదే జరిగింది. మానసిక హింస భరించలేని సుభద్ర ఆ విషయం చెప్పే తమ మధ్య జీవితం విసుగెత్తి తమకేమాత్రం నచ్చని పెళ్ళికొడుకుని తొందరపాటుతో ఆంగీకరిస్తుందని భావించారు తప్ప. సుభద్ర మాటల్లోని ఆంతరంగిక వేదనను గుర్తుపట్టలేకపోయేరు. తల్లితండ్రుల మాటలు పసిగట్టిన సుభద్ర నిట్టూర్చి అనుకుంది. "పిచ్చి శశిరేఖ। వైవాహిక జీవితం ఒక జూదం లాంటిది అనేది. అసలు ఆడదాని జీవితమే జూదం లాంటిది। అందునా కన్నెపిల్ల పెరిగేకొద్దీ ఇటు తల్లితండ్రుల దృష్టిలోనూ, అటు సంఘదృష్టిలోనూ జూదపు పావుగానే వుంటుంది" అనుకుంది.

పెళ్ళి అయి రెండు మూడు నెలలు గడచాక ఒక వేసంకాలం చల్లని సాయంకాలం, భర్తతో కబుర్లాడుతూ కూర్చుంది సుభద్ర. "నాకు డిగ్రీలేదు. నువ్వు ఒప్పుకోవు అనుకున్నాను. అందులో మీ అమ్మగారు. నేను నలుపని తెగ గునిశారుట కదా। మరెందుకు ఒప్పుకున్నావు?" అన్నాడు రావు.

"ఎందుకు ఒప్పుకున్నాననుకున్నారు?" ఎదురుప్రశ్న వేసింది సుభద్ర.

"నేనంత ఆలోచన కలవాడ్ని కాను. మధ్యవర్తులువచ్చి పిల్ల చూపులకు రమ్మనగానే మా వాళ్ళు తొందరచేశారు తీరా వచ్చినాక. నీకు డబుల్ డిగ్రీ లున్నాయని తెలిసింది. నా ముందు నిజం పెళ్ళికూతుర్లా తలొంచుకుని కూర్చున్న నిన్ను చూస్తే నాకు జాలేసింది. నేను నీకు తగకపోయినా నీవు నచ్చలేదని నేను తప్పించుకుందుకు చెప్పాల్సివుండేది. అలా చెప్పటం నిన్ను అవమానించినట్లు అవుతుందని అన్పించింది. అంచేత నాకు అభ్యంతరం లేదని ధైర్యంగా చెప్పాను. కాని మనసులో ఏదో బితుకు. నీవు నా భార్య కావటానికి ఇషపడవనే అధైర్యం। మీ వాళ్ళనించి ముహూర్తాలకి కబురువచ్చే సరికి నన్ను నేనే నమ్మలేకపోయేను. నిజంగా ఎలా ఒప్పుకున్నావ్?" అన్నాడు తన్మయంగా, రావు. సుభద్ర తన మనసులో పెళ్ళికి ముందు అనుకున్న మాటలన్నీ చెప్పాలని అనుకుంది. కాని తన మనసులో మాట చెపే తనని పిచ్చిదానిగా నన్నా జమ చేస్తారు। లేక ఇంకోవిధంగా నయినా తలపోసి జీవితం నరకప్రాయం చేస్తారు. ఎంతయినా అతను కట్టుకున్న భర్త। పందెం పావులు అతని చేతులో వున్నాయి। యిప్పుడు తను తన మనస్సుని కప్పెట్టుకుని మాట్లాడాలి" అనుకుంది సుభద్ర।

"ఒక్కొక్కర్ని చూసిన వేళావిశేషం। మీ చేతుల్లో నా జీవితం సంతోషంగా సౌఖ్యప్రదంగా గడిచిపోతుందని నా మనస్సు నాకు చెప్పింది. అంచేత మిమ్మల్నే చేసుకోవాలని పట్టుబట్టాను." అంది ముద్దుగా నవ్వుతూ, సుభద్ర।

చిన్నప్పుడంతా తములపాకులు వేసుకుని నోరు ఎర్రగా పండించుకునే వాడ్ని। అందరూ. నీ భార్య నిన్నమితంగా ప్రేమిస్తుంది. అంటూ వుండేవారు. అది నాపట్ల నిజమయింది. సుభా," అన్నాడు సంతోషంగా రావు।

మనస్సు చివుక్కు మనిపించినా. ఒక వ్యక్తి నిండయిన తృప్తి అనుభవించుతూండగా తాను అసత్య దోషం. పాలపడటానికి ఆస్కారం లేదు కదా, అని భావించింది. సుభద్ర। ★

# బొమ్మరిల్లు

## మా పాప

మా పాప నవ్వులే
మరుమల్లె పూలు
నా యెదను మురిపించు
ఆ పరిమళాలు

మా పాప చూపులే
మాణిక్య దీపాలు
నాలోని చీకట్లు
అవి పార్రదోలు

మా పాప మాటలే
మధుర గేయాలు
అవి నాకు నిరతమ్ము
శ్రవణ పేయాలు

## అమ్మా!

అమ్మా నువు నీలాలా
ఆకాశం అయితే
నేను చందమామనై
నీలో నే వెలుగుతా

అమ్మా! నువు కదలాడే
నల్లమబ్బువై తే
మెరుపు తీగనై నీలో
మురిపెంగా నవ్వుతా

అమ్మా! నువు అల్లుకున్న
పొదరిల్లే అయితే
విరబూసిన పువ్వునై
సరదాగా ఆడుతా

— ఈదుపల్లి